## ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

జైనూర్,అక్టోబర్ 31: మండలకేంద్రంలోని సివిల్ సప్లై గోదాం ఆవరణలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు దత్తు జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో నాయకులు దినాకర్, మారుతి, జగపతిరావు, దుందిరావు, లక్ష్మణ్ , రుకుంబాయి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

వాంకిడి, అక్టోబర్ 31 : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్య విస్తరణ అధికారి రవిదాస్ అన్నారు. వాంకిడి ఉన్నత శ్రేణి సర్కారు దవాఖాన ఆధ్వర్యంలో మండలంలోని ఖమానా గ్రామంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ వైద్య పరీక్షలు చేసి, అవసరమున్న వారికి మందులు అందించారు. అలాగే గ్రామంలో డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భగవాన్ దాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## సురక్ష బీమా పథకాలపై అవగాహన

జైనూర్, అక్టోబర్ 31 : నాబార్డు సౌజన్యంతో సహకార బ్యాంకు శాఖ జైనూర్ ఆధ్వర్యంలో ఆశపెల్లిలో సురక్ష బీమా పథకాలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాబార్డు ఎఫ్ఎల్సీ లోక రాంరెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ బ్యాంకులో పొదుపు ఖాతా తీసుకోవాలన్నారు. రైతులు వారికి వచ్చిన ఆదాయంలో కొంత డబ్బును డిపాజిట్ చేసుకోవాలని కోరారు. సకాలంలో స్వల్పకాలిక రుణాలు చెల్లించి కొత్త రుణాలు పొందాలన్నారు. అలాగే సహకార బ్యాంక్ ఖాతాదారులకు అందిస్తున్న ప్రధానమంత్రి జీవన జ్యోతి, సురక్ష బీమా యోజనపై అవగాహన కల్పించడంతో పాటు సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్, కిరణ్, గ్రామ సర్పంచ్ రాథోడ్ రాందాస్, గ్రామ పటేల్ కాంబ్లే శంకర్, మాజీ సర్పంచ్ దుద్రం, రాథోడ్ హీరు నాయక్, పాక్స్ సెక్రటరీ రాథోడ్ ప్రకాశ్ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా కుమ్రం భీం, కాశీ పటేల్ వర్ధంతి

జైనూర్,అక్టోబర్ 31: మండలకేంద్రంలోని కుమ్రం భీం చౌరస్తాలో కుమ్రం భీంతో పాటు జైనూర్ మండల వ్యవస్థాపకుడు కొడప కాశీ పటేల్ వర్ధంతి వేడుకలను ఆదివాసి గిరిజనులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. డోలు భజంత్రీలతో ర్యాలీగా వచ్చి సంస్కృతి, సాంప్రదాయ రీతిలో పూజలు చేసి నివాళులర్పించారు. వేడుకల్లో కుమ్రం భీం మనుమడు కుమ్ర సోనేరావు, మాజీ జడ్పీటీసీ కొడప విశ్వంబర్, సహకార సంఘం చైర్మన్ హన్ను పటేల్, మాజీ ఎంపీపీ కొడప ధర్మారావు, నాయకులు కొడప వామన్ రావ్, కొడప సోనేరావ్, కాసి పటేల్ గూడ దేవారీ ఆత్రం గుణవంతురావ్ , ఆదివాసీ నాయకులు, ఆదివాసులు పాల్గొన్నారు.



జైనూర్ : జామ్ని గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పోస్టర్ విడుదల చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రెబ్బెన : బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి





తిర్యాణి : గుడిపేట్ గ్రామస్తులతో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

ఆసిఫాబాద్ : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మి

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి
- కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ నాయకుల చేరిక



ఆసిఫాబాద్ టౌన్ : పర్సనంబాల గ్రామంలోని అడ్డాఘాట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్

ఆసిఫాబాద్ అక్టోబర్ 31: బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యరి, జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి అన్నారు. నియోజకవర్గంలో ఆసిఫాబాద్, కెరమెరి, చిర్రకుంట, వాంకిడి, దొడ్డిగూడ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ పార్టీలకి చెందిన నాయకులు, కార్యకర్తలు ఆమె సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో, స్వరాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ దండే విఠల్ పార్టీలో చేరిన టీడీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోల్కార్ సాయితో పాటు పలువురిని అభినందించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వరరావు, సింగిల్ విండో చైర్మన్, నాయకులు బలరాం, బండి రవి, మల్లేశ్ , వినేశ్, యాదవ్, అశోక్, రామచందర్, జావిద్, హైమద్ పాల్గొన్నారు.

### ఆసిఫాబాద్ మండలంలో..

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 31 : మండలంలోని పర్సనంబాల, అడ్డాఘాట్ గ్రామాల్లో ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేసి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీటీసీలు కాల్వ రమేశ్, సత్రవేణి మల్లేశ్, సర్పంచ్‌లు కిష్టయ్య, దినాకర్, ఉప సర్పంచ్ తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు కోట గొల్ల, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

### భారీ మెజార్టీతో కోవ లక్ష్మిని గెలిపించాలి..

రెబ్బెన, అక్టోబర్ 31 : ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని గోలేటి గ్రామ సర్పంచ్ పోటు సుమలత అన్నారు. గ్రామంలో గల నర్సరీలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బడుగు, బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ప్రజలందరూ బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని కోరారు.



రెబ్బెన : గోలేటి నర్సరీ లో ప్రచారం చేస్తున్న సర్పంచ్ పోటు సుమలత

### గెలుపే లక్ష్యంగా పని చేయాలి..

ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్ట పని చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో లో పొందుపర్చిన ప్రతి పథకాన్ని ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడగాలని సూచించారు. ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జడ్పీటీసీ వేముర్ల సంతోష్, పీఏసీఎస్ చైర్మ న్ కార్నాథం సంజీవ్‌కుమార్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు చెన్న సోమశేఖర్, రైతు బంధు సమితి జిల్లా సభ్యురాలు కుందారపు శంకరమ్మ, సర్పంచ్ బొమ్మినేని అహల్యాదేవి, కోలే శ్యాంరావు, మోర్ల శ్రీనివాస్, బుర్స పోశమల్లు, ఎంపీటీసీలు పెసరి మధునయ్య, సంగం శ్రీనివాస్, రాము, ఉపసర్పంచ్ మడ్డి శ్రీనివాసగౌడ్, కోఆప్షన్ మెంబర్ జౌరొద్దీన్, మాజీ సర్పంచ్ పెసరి వెంకటమ్మ, బీఆర్ఎస్ మహిళా మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, బీఆర్ఎస్ నాయకులు జుమ్మిడి ఆనందరావు, పందిర్ల మధునయ్య, నవీన్‌జైస్వాల్, బొమ్మినేని శ్రీధర్, దుర్గం భరద్వాజ్, మెడెం చిరంజీవిగౌడ్, దుర్గం రాజేశ్, దాగం దామోదర్, ఉబెదుల్లా, మన్యం పద్మ, రామడుగుల శంకర్ ఉన్నారు.

### కోవ లక్ష్మి విజయం ఖాయం..

కెరమెరి, అక్టోబర్ 31: ఆసిఫాబాద్ ఎమ్మెల్యేగా అభ్యర్థి కోవ లక్ష్మి ఘన విజయం సాధించడం ఖాయమని ఎంపీపీ పెందోర్ మోతీరాం, జడ్పీటీసీ సెడ్మాకి దుర్పతాబాయి, వైస్ ఎంపీపీ సయ్యద్ అబూల్ కలాం ధీమా వ్యక్తం చేశారు. మండలవ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి మంగళవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కోవ లక్ష్మిని గెలుపించాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. స్థానికులను కాదని డబ్బులు తీసుకొని అవినీతిపరులకు టికెట్ కేటాయించిన కాంగ్రెస్‌కు, మత ఘర్షణలు సృష్టించే బీజేపీకి గుణపాఠం తప్పదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అంటే ప్రజలకు భరోసానిచ్చే పారీ అని, మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించి తీరుతుందని వారు జోస్యం చెప్పారు. పీఏసీఎస్ చైర్మన్ శంకర్, మా జీ ఎంపీటీసీ రాజయ్య, బీఆర్ఎస్ నాయకులు మడావి రఘునాథ్, పెందోర్ జల్పత్‌రావ్, సెండే సక్కారాం, మున్నా, పూసం భీంరావ్, జాహేద్ ఖాన్, శ్రీనివాస్, పెంటు, వెంకటేశ్ పాల్గొన్నారు.



కెరమెరి : మండల కేంద్రంలో పోస్టర్‌ను అతికిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

### కోవ లక్ష్మిని గెలిపించాలని తీర్మానం..

జైనూర్, అక్టోబర్ 31: మండలంలోని జామ్ని గ్రామంలో ఆదివాసీ ప్రధాన్ సమాజం జిల్లా , రాష్ట్ర, మండలాల కార్యవర్గ నాయకులు,ప్రజలు, ప్రత్యేక సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రధాన్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు పెందోర్ సుధాకార్, జిల్లా కార్యదర్శి గెడాం కృష్ణ తీర్మానం చేసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లాకేంద్రంలో ప్రధాన్ భవనం , పలు మండల కేంద్రాల్లో ఆత్మగౌరవ భవనాల కోసం కోవ లక్ష్మి గారు కృషిచేశారని గుర్తుచేశారు. తొమ్మిది తెగల ఆదివాసుల ఐక్యంగా ఉంటూ కారుగుర్తుకు ఓటువేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ రాహుల్ ,మెస్రం కృష్ణ, సంతోష్, సతీశ్‌ముండె, సమాధాన్ ఉన్నారు.

### నేడు కోవ లక్ష్మి ప్రచారం..

లింగాపూర్,అక్టోబర్ 31 : మండలంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి బుధవారం ప్రచారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ అడే సవిత, వైస్ ఎంపీపీ అడే ఆత్మారాం బుధవారం 'ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

### కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి ..

తిర్యాణి, అక్టోబర్ 31: ఆచరణ సాధ్యం కానీ హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మాండ్ల జగదీశ్ అన్నారు. మండలంలోని గుడిపేట్, కొర్లొంక, నౌగాడ్, పటార్‌గూడ తదితర గిరిజన గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, ఆత్రం సక్కు యూత్‌ఫోర్స్ జిల్లా అధ్యక్షుడు ఆత్రం వినోద్, జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, గుడిపేట్, ఖైరీగూడ, గడలపల్లి సర్పంచ్‌లు జంగుబాయి, బాదీరావు, గుణవంతరావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ముత్యం రాజయ్య, బ్రహ్మం, మెరుగు వెంకటేశం, కృష్ణ, రేగొండ రమేశ్ కార్యకర్తలు గిరిజనులు పాల్గొన్నారు.